Cover Page

DOI: http://ijmer.in.doi./2022/11.04.61-148

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:4(4), April: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2022
Publication Date:10th May 2022
Publisher: Sucharitha Publication, India

# 41. శతాబ్ది సూరీడు నవల – సూరీడు పాత్ర వైవిధ్యం

**డా॥ ఢిల్లీశ్వరరావు సనపల**
తెలుగు అధ్యాపకులు
ప్రభుత్వ డిగ్రీ కళాశాల
శ్రీకాకుళం
చరవాణి : 94419 44208

ఆధునిక తెలుగు సాహిత్యంలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న రచయిత్రి మాలతీ చందూర్. ఏలూరులో పుట్టి చెన్నైలో స్థిరపడిన మాలతీ చందూర్‌గారు కృష్ణా జిల్లా నూజివీడులో 26 డిసెంబర్ 1928లో జన్మించారు. 1952 నుండి పత్రికల్లో శీర్షికలు రాయడం ప్రారంభించి తెలుగులో 25 నవలలు రాశారు. 300 పైగా ఆంగ్ల రచనలను తెలుగులోకి అనువదించిన ఘనత మాలతీ చందూర్ గారిది.

**కథాంశం :**

మాలతీ చందూర్‌గారు రాసిన నవలల్లో శతాబ్ది సూరీడు ఒకటి. 20వ శతాబ్దపు తొలి దశకం మొదలు 20వ శతాబ్దపు తుది దశకం వరకు గల కాలంలో సమాజ జీవన గమనం, స్త్రీ జీవిత వైచిత్రిని శతాబ్ది సూరీడు నవలలో చిత్రించారు. నవలలో ప్రధాన పాత్రలుగా నలుగురు స్త్రీలు మరియు వారి జీవన విధానంలో సంతరించుకున్న మార్పులు దర్శింపజేశారు.

ఇరవయ్యో శతాబ్దపు మొదటి దశకంలోని సూరమ్మను గుండు కొట్టించి ఇంటికే పరిమితం చేశారు. అన్నదమ్ములు మరియు ఇంట్లో వాళ్ళు. ఇది తొలితరానికి చెందిన సూరమ్మ స్థితి. సూరమ్మ పెంచిన కమల పరిస్థితులతో రాజీ పడలేదు. తన మార్గం తాను తెలుసుకుంది. కుటుంబ గౌరవం, పరువు, ప్రతిష్ట అనేవి స్త్రీలకే కాదు పురుషులకు కూడా ఉండాలంది. ఉద్యోగం చేసుకుంటూ తనదారి తాను ఎన్నుకుంది రెండో తరం కమల.

మూడోతరానికి చెందిన పద్మ కొడుకులనీ, కోడళ్ళనీ సమంగా పదేసి నెలలు మోసి, కని, పెంచి పెద్ద చేస్తారు. పుట్టుకలో, పెరగడంలో కాని వ్యత్యాసం ఆడపిల్ల పెళ్ళి చేసుకున్నంత మాత్రాన ఎందుకు పరాయైపోతుంది. ఆస్తిపాస్తులు కాదు, ప్రేమాభిమానాల్లో, కష్టసుఖాల్లో, సమానత్వం లేకపోతే ఎలా? అని ప్రశ్నిస్తుంది. తన భర్తను తానే ఎన్నుకొని పెళ్ళి చేసుకుంటుంది.

ఈ పెళ్ళిళ్ళు, ఆచారాలు, దేశవిదేశ సంప్రదాయాలు వీటన్నింటినీ పక్కకు నెట్టి, నాలుగోతరానికి చెందిన సౌజన్య ఆత్మవిశ్వాసంతో కొత్త ప్రపంచాన్ని, కొత్త జీవితాన్నీ తెలుసుకోవాలన్న ఉత్సాహంతో పైచదువుల కోసం అమెరికా పయనమై వెళుతుంది. యిరవయ్యో శతాబ్ది మొదటి దశకంలో ఆరంభమైన సూరీడు జీవితం అదే శతాబ్దపు ఆఖరి దశకంలో ఒక నవ యువతి (సౌజన్య) విజ్ఞాన తృష్ణకు పునాది కాగా నాలుగు తరాల నారీ జీవితాన్ని కలుపుతున్న అదృశ్య బంధం ఈ నవల. నాలుగు తరాల నారీ జీవితాన్ని, జీవిత వైవిద్యాన్ని చూసిన వ్యక్తిగా సూరీడు (సూరమ్మ) పాత్ర దర్శనమిస్తుంది.

**సూరీడు పాత్ర వైవిధ్యం :**

ఈ శతాబ్ది మరో అయిదేళ్ళకి కాలగమనంలోకి అడుగుపెడుతుందనగా ఏడేళ్ళ సూరీడు పట్టుపరికిణీ గట్టిగా జడవేసి నాగారం, జడబిల్ల చుట్టి, మెళ్ళోకంటె, నడుంకి వడ్డాణం, పట్టుచేతుల ముంజేతి మురుగులు కాళ్ళకి కడియాలు బొద్దుగా చిన్న గుమ్మడి పండులా ఉన్న సూరీడు ముగ్గురు అన్నదమ్ములు, నలుగురు అక్కలూతరువాత పుట్టిన కడసారి ఆడపిల్ల. భానువారం పుట్టింది కాబట్టి సూరమ్మ అని నామకరణం చేశారు. సూరీడు జీవితం అత్యంత వైవిద్యభరితంగా సాగింది. తొంబైయేళ్ళు పైబడి బ్రతికిన సూరీడు (సూరమ్మ)కి అయిదేళ్ళ ప్రాయం నుండే అనేక అనుభవాలు ఎదురయ్యాయి. కాలానుకూలంగా సూరీడు జీవితంలో అనేక మలుపులు సంతరించుకున్నాయి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:4(4), April: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2022
Publication Date:10th May 2022
Publisher: Sucharitha Publication, India
DOI: http://ijmer.in.doi./2022/11.04.61-148

పసిప్రాయంలో అక్కలకు, అన్నలకు అల్లారు ముద్దు చెల్లిగా, తండ్రి మరణంతో అందరి చేత చీదరింపుకు గురైన పసిదానిగా తల్లి స్థితిని చూసి భయపడిన చిన్నారిగా, అప్పుడప్పుడే లోకజ్ఞానం తెలిసిన పిల్లలా సూరీడు దర్శనమిస్తుంది. తండ్రి యాజులుగారి మరణంతో సూరీడు మడి, మైలు, అశౌచికం మొదలైన మాటలు వింటుంది. వొదినా మైలంటే ఏమిటి? అని అడిగిన సూరీడులో అమాయకత్వం, జ్ఞాన తృష్ణ తెలియవస్తుంది. తండ్రి మరణంతో తల్లి వికృత రూపం, తల్లి ఆహార్యంలో వచ్చిన మార్పులను చూసి భయపడిన సూరీడుకి అవ్యక్తమైన భయం పైకి చెప్పలేని గుబులు ఏర్పడింది. సూరీడు జీవితం అడుగడుగునా ఆంక్షలతో, అవమానాలుతో ముందుకు సాగింది. చదువు పట్ల ఆంక్షలు మొదలయ్యాయి. "ఆడదానికి చదువెందుకురా? రేపోమాపో పెళ్ళి చేసి పంపేదానికి పెద్ద బాలశిక్ష దేనికి? చదవక మొగవాడు, చదివి ఆడది చెడిపోతారు అంటూ గొడవ చేశాడు చిన్నాన్న గారు" (పుట 2, పేజి 12)

సూరీడుకి ఎనిమిదేళ్ళ వయస్సులోనే వివాహం జరిగిపోయింది. పెళ్ళైన ఒక్క నెలరోజులకే ఆమెపై ఆంక్షలు మొదలయ్యాయి. సహజమైన బాల్యం అనుభవించడానికి అవకాశం లేకపోయింది. "సూరీడు ఒక్క నెల రోజుల్లో పెద్ద ఆరిందలా అయిపోయింది. పూర్వలాగా పరుగులు పెట్టడం, తొక్కుడు బిల్లా, చింతగింజలు కాలం అయిపోయింది". పెళ్ళైన తరువాత కట్టుబాట్ల ఉచ్చులో ఇరుక్కుపోయి ఊపిరాడని స్థితికి చేరింది. నోములు, వ్రతాలు పేరుతో ఎన్నో కొత్త అంశాలు సూరీడు జీవితంలోకి వచ్చి చేరాయి. సూరీడు పెళ్ళై కాపురానికి కూడా వెళ్ళకుండానే యాడాది గడవక ముందే భర్త పోయాడు. దాంతో సూరీడు జీవితం ఆంక్షల విషవలయంలో చిక్కుకుపోయింది.

తొమ్మిదేళ్ళ సూరీడు పట్టు పరికిణీ కట్టుకోరాదు. పూలు, కుంకుమ, కాలిమెట్టెలు పెట్టుకోరాదనే ఎన్నో ఆంక్షలు విధించబడ్డాయి. "ఏడాది క్రితం పల్లకిలో ఊరేగింది. ఈ రోజున ఎముకలు కొరకే చలిలో చీకట్లో దొంగచాటుగా కాలువలో ముంచారు. ఆనాడూ తనకేం తెలీదు. ఈనాడూ తెలీదు. వాళ్ళు యివన్నీ చేయిస్తున్నారు. తాను బొమ్మల పెళ్ళిలో బొమ్మలాగ అన్నీ చేయించుకుంటున్నది". తన ప్రమేయం లేకుండానే తన జీవితంలో అతి ముఖ్యమైన ఘట్టాలు జరిగిపోయాయి. తొమ్మిదేళ్ళ వయస్సు నుండే సూరీడు జీవితం వేరొకరి ఆదేశ నిర్దేశాల మీద ఆధారపడి సాగడం ప్రారంభమైంది. ఆచారాలు, కట్టుబాట్లు పేరుతో అనేక ఆంక్షలు తనపై పడ్డాయి. "బయటకెళ్ళకు, పొద్దున్నే వదినలకు కనబడకు, చీరకట్టుకోవడం నేర్చుకో, రంగు పరికిణీలు కట్టుకోకు" ఇలా కట్టుబాట్లు బిగుసుకోవడం ప్రారంభమయ్యాయి. సూరీడు చదువుకుంటుంటె ఎవ్వరూ ఊరుకోవడం లేదు. తల దువ్వుకోవడం కూడా స్వేచ్ఛగా చేసుకోలేని స్థితి సూరీడుది. ఆ ఏడు గోదావరి పుష్కరాల్లో జుట్టు కత్తిరించేసి బోడుగుండు చేయించారు అన్నలు. అంతటితో సూరీడు బండరాయి అయిపోయింది. సూరీడు సూరమ్మగా మారిపోయింది. అందరి ఆడపిల్లల్లా తను ఏ అచ్చటా ముచ్చటా పొందలేని స్థితి తనది. తన ప్రమేయం లేకుండానే దురదృష్టవంతురాలుగా ముద్ర పడిపోయింది. ప్రతి సందర్భంలోనూ తన పట్ల జరుగుతున్న వివక్షకు సంబంధించి ఎన్నో ప్రశ్నలు సూరీడు మనస్సులో తల్లెత్తేవి. సూరీడు రజస్వలైన నాడు పెద్ద దుమారమే లేచింది. తన యీడుదే సుబ్బలక్ష్మికి ఎంతో సంబరంగా జరిగిన కార్యక్రమం తన విషయంలో విషాదంగా చూడబడింది. సూరీడు మనస్సులో ఎన్నో ప్రశ్నలు మొదలయ్యాయి. "సుబ్బలక్ష్మి పెద్దదైతే అంత పండగ జరిపించి, తను పెద్దదైతే తిట్టి పోస్తున్నారు. దేనికి? తనకి మొగుడు లేడనా? మొగుడు లేకపోతే తనకి ఏమీ జరగవా? తన మొహాన బొట్టు తీసేసినట్లే తన జీవితంలోంచి పండుగలు కూడా లాగి పారేస్తారా? తన భర్త పోయాక తలపై గల జుట్టు గొరిగించకపోవడం కూడా పెద్ద వివాదానికి దారి తీసి ప్రతిరోజూ ఏదో ఒక విధంగా రగులుతూనే ఉండేది. సూరీడుకి పదిహేనేళ్ళు వచ్చేసరికి తన స్థితి ఏమిటో తనకి అర్ధమౌతూ వస్తుంది. తనకంటూ ఏమీ లేదు అనే స్థితి అప్పుడప్పుడే తెలియవస్తుంది. ఆ ఇంట్లో తను కేవలం ఒక పని మనిషే అనే స్థితి అర్ధమైంది. తన అభిప్రాయంతో నిమిత్తం లేకుండానే అత్తవారింటికి వెళ్ళవలసి వచ్చిన సూరీడుకి మరో కొత్త సమస్య ఎదురైంది. తండ్రిలా ఆదుకోవాల్సిన మామగారు తనను కోరుకోవడంతో ఏదో తెలియని వికారం ఆవహించింది. అప్పుడప్పుడే ఆలోచించడం నేర్చుకుంటున్న సూరీడు బుద్ధి వికసిస్తుంది. తన దేహంలో అందరూ అనుకునేటట్లు అలజడలుగానీ, కోరికలు గానీ లేవు. అసలు స్త్రీకి దైహిక వాంచ ఉంటుందన్న

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:4(4), April: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2022
Publication Date:10th May 2022
Publisher: Sucharitha Publication, India

DOI: http://ijmer.in.doi./2022/11.04.61-148

విషయం కూడా ఆమెకు తెలియదు. అయినా ఆ సమయంలో కూడా తనే అవమానపడింది. మేకవన్నె పులిలాంటి మామగారు సూరీడుదే తప్పన్నట్లు చిత్రించారు. ఆ సంఘటనతో సూరీడు జీవితంలో కొత్త మలుపు ఏర్పడింది. తల్లి మరణంతో సూరీడు ఏకాకిగా మారింది. తనకు మనోవర్తిగా వచ్చిన ధనంపై ఆశపడేవారే గాని తనని సొంతంగా చూసేవారు బంధువర్గంలో కరువయ్యారు. ప్రతి ఒక్కరి అవసరాలు తీర్చే పనిమనిషిగా తయారయింది సూరీడు. అక్కలు, అన్నలు వారి పిల్లలు ఇలా ఎవరికి ఏ పని ఉన్నా సూరీడు వారికి జీతం లేని పనిమనిషిగా కనబడేది. తన అభిప్రాయంతో ప్రమేయం లేకుండానే వారి అవసరాలు తీర్చే మనిషయ్యేది. ఎంతో పని చేయించుకొని కూడా ఒక్క సైను పంచె కూడా కొనివ్వని సందర్భాలు సూరీడు జీవితంలో ఎన్నో ఉన్నాయి. చిన్న వదిన సావిత్రి గౌరిదేవి నోములకు సూరమ్మని రమ్మని పిలిచి పదిరోజులు పాటు అన్ని పనులూ చేయించుకొని యిరుగుపొరుగు వారిచ్చిన దక్షణలు, రెవికలు తనే ఉంచుకున్న చిన్నొదిన పదిరోజులైపోయిన మరునాడు “సూరమ్మా ఒక తెల్ల రెవిక ముక్క రాలేదు. మీ అన్నయ్యతో చెప్పి తరువాత తెప్పిస్తాలే అని సాగనంపుతుంది” (పేజి 31) ఆ సందర్భంలో సూరమ్మకి నవ్వు ఏడుపు రెండూ వచ్చాయి. చిన్నక్క గారు కూతురు పెళ్ళికని పిలిచి అడ్డమైన పనులు చేయించుకోవడమే కాకుండా సూరమ్మ చేత తన కూతురుకి బంగారం కూడా కొనిపించుకొని పెళ్ళి పందిరిలో చుట్టాలందరికీ బట్టలు పెడుతుంది గానీ సూరమ్మకు సైను పంచెను కూడా ఇవ్వకుండా చిరిగిన పాత చీర యిచ్చి కుట్టించుకోమంటుంది.

“తొమ్మిదో ఏట నుండి ప్రతీది సహించడం నేర్చుకున్న సూరమ్మ పెదవి మెదపేది కాదు.” తలవంచుకు తన పని తాను చేసుకుపేయేది. వివేకం అనబడే పిరికితనం సూరమ్మను ఆవహించేది.

చిన్నక్క కూతురు కామమ్మ పురుడుపోసుకోవడానికి వచ్చినప్పుడు తనకు సేవలు చేయడానికి సూరమ్మే అవసరమయింది. సూరమ్మ తన చిన్నక్క కూతురు కామమ్మకు అనేక విధాల పరిచర్యలు చేసింది. కాన్పు వచ్చిన రోజు కామమ్మ ఒక ఆడబిడ్డకు జన్మనిచ్చి మరణిస్తుంది. కామమ్మ మరణంతో పుట్టిన బిడ్డను ఆదరించేవారే  కరువయ్యారు. అంతేకాకుండా అబంశుభం ఎరుగని పసిదానిపై తల్లిని మింగిన దరిద్రగొట్టుగా ముద్ర వేశారు. ఎవ్వరూ చేరదీసిన పాపాన పోలేదు. ఆ సందర్భంలో పురిటిబిడ్డను తన చేతుల్లోకి తీసుకున్న సూరమ్మ బిడ్డ నోటిలో పంచదార నీరు పోసి ఆకలి తీర్చింది. ఆశ్చర్యంగా ఆ బిడ్డ కూడా సూరమ్మ తప్ప ఎవరు ఎత్తుకున్నా అరిచి గోలపెట్టేది. కామమ్మ కార్యక్రమం ముగిసిన తర్వాత పసిబిడ్డను అటు కామమ్మ అత్తవారు గానీ కామమ్మ కన్నవారు గానీ ఆదరించలేదు. కామమ్మ తండ్రి పిల్లకు పాలడబ్బాలు కొనడం కూడా దండగగా భావించిన సందర్భంలో సూరమ్మ పసిబిడ్డను పెంచుకోవడానికి నిర్ణయించుకొని వారికి ఒప్పించి బిడ్డను తనతో తీసుకొని వచ్చి అల్లారు ముద్దుగా పెంచుకొంటుంది. పెంచడం ప్రారంభించిన సూరమ్మకు పిల్లవలన ఎన్నో ఇబ్బందులు తలెత్తినా వాటిని లెక్క చెయ్యలేదు.

“పిల్ల పోతపాలు వల్లనో తల్లి లేకపోవడం వల్లనో రాత్రిళ్ళు గుక్క పట్టి ఏడ్చేది. తెల్లవార్లు చేతుల్లో పెట్టుకొని యిటూ అటూ తిప్పుతుండేది” సూరమ్మ. అంతేకాకుండా రాత్రుళ్ళు నిద్ర లేకపోవడం వలన భోజనం జీర్ణం కాకపోవడంతో రాత్రి భోజనం మానుకుంది. అలా ఒంటిపూట భోజనం ముప్పై ఏళ్ళు దాటక ముందే సూరీడుకి అలవాటైపోయింది. పెంచుకున్న బిడ్డకు అంగరంగ వైభవంగా బారసాల చేసి కమల అని నామకరణం చేశారు. కమలను పెంచడంలో సూరమ్మ మునుపటి స్థితికి పూర్తి భిన్నమైనదిగా మారిపోయింది.

కమలకు కావలసిన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడంలో ఎంతో శ్రద్ధ, శ్రమ పడేది సూరమ్మ. “అంతదాకా లేని నేను, నాకు, నాపిల్లకు అన్న తాపత్రయం మొదలైంది” (పుట 44)  ఈ తాపత్రయం క్రమంగా పెరిగి సూరీడు (సూరమ్మ)లో గల మార్ధవం, భారీతనం కనుమరుగై పోతూ వచ్చాయి. “తన పిల్ల అంటూ కాకి గూడు కోసం పుల్లలు చేర్చినట్లు ఇంటికి సామాన్లు పిల్లకి బట్టలు వస్తువులు అంటూ కూడబెట్టడం అలవాటైంది. పెళ్ళిళ్ళూ, శుభకార్యాలు, రోగాలు జబ్బులు అంటే రెక్కలు కట్టుకు వాలిపోయే సూరీడు పిల్లతో ఎలా రాను వీలుపడదు అని నిర్మొహమాటంగా చెప్పేస్తుంది. నోరు వాయి లేక

Cover Page

DOI: http://ijmer.in.doi./2022/11.04.61-148

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:4(4), April: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2022
Publication Date:10th May 2022
Publisher: Sucharitha Publication, India

ఎవరేమన్నా గుడ్ల నీళ్ళ కక్కుకుని వూరుకొనే సూరమ్మకి మాటలొస్తున్నాయి. ఆ పిల్ల కోసం సూరీడులోని మాతృప్రేమ ఆడపులిలా గర్జించడం నేర్చుకుంది.

భూమ్మీద పడినపుడు నష్టజాతకురాలై వుండవచ్చు. సూరీడు వడిలోకి తీసుకున్న మరుక్షణంలో కమలకి మహారాజయోగం పట్టింది. అంతలా సూరీడు (సూరమ్మ) కమలను పెంచింది. కమలకు చదువు నేర్పించడానికి స్కూలుకి పంపించేది. తన చిన్నతనంలో తను పోగొట్టుకున్న సరదాలు, సంతోషాలన్నీ కమలకి అందే విధంగా సూరమ్మ అన్ని విధాలా ప్రయత్నం చేసి సఫలమైంది. ఒకప్పుడు కమలను చూసి బాధపడిన బంధువులూ, వాళ్ళ పిల్లలు కమలను చూసి అసూయపడే విధంగా కమలను పెంచింది. కమల చదువు పూర్తి కాకముందే సత్యంతో వివాహం కావడంలో సూరమ్మ అసహాయరాలైంది. ఐతే కమలను చేసుకోబోయేవాడు కమలకు నచ్చాలి అని సూరమ్మ అంటుంది. సత్యంతో వివాహం తరువాత కమల జీవితంలో వచ్చిన మార్పును చూసి సూరమ్మ మదనపడుతుంది. చేతులారా కూతురి జీవితం నాశనమైందని బాధపడుతుంది. అనేక సందర్భాఅల్లో తన దురదృష్టాన్ని నిందించుకుంటుంది. కమలకి సత్యం వలన పుట్టిన బిడ్డ పద్మ. పద్మను పెంచడంలో సూరమ్మ ఎంతో శ్రద్ధ వహిస్తుంది. మనుమరాలి ఆలనాపాలన తనే చూసేది. కమల స్కూల్ టీచర్‌గా ఉద్యోగం చేయడం కారణంగా పద్మను పెంచే బాధ్యత సూరమ్మే తీసుకుంది. పద్మ పెద్దదౌతున్న క్రమంలో జరిగిన ఎన్నో మార్పులును సూరమ్మ జీర్ణించుకోలేకపోయేది. తన కాలంనాటి సంగతులతో ముడిపెట్టుకొని చూసి మదనపడేది. అదే సందర్భంలో కమలతోనూ, పద్మతోనూ చీదరింపులకూ గురయ్యేది. అయినా మరుక్షణంలో అంతా తనవారే అని మురిసిపోయేది. కమలను పెంచే క్రమంలో ఒక్కో పూట భోజనానికి అలవాటు పడిపోయిన సూరమ్మను అమ్మా నువ్వు రాత్రిళ్ళు అన్నం తిను. చిక్కిపోతున్నావే అన్న కమలను చూసిన సూరమ్మ మనస్సు సంతోషంతో నిండిపోయి ఆనంద భాష్పాలు రాలుస్తుంది. “ఎవరికీ అక్కర్లేక చాకిరీకి తప్ప నేనెందుకూ పనికిరానిదానిగా అందరూ చూశారు. నువ్వు అమ్మా రెండో పూట తిను అంటుంటే నిజంగా కడుపు నిండిపోయింది అంటుంది” (పేజి 67) ఏ చిన్న ఆనందం కలిగినా సంతోష పడిపోయి అందరితో పంచుకొనేది సూరమ్మ. తన కూతురు కమల తనింటికి కొత్త వస్తువు కొన్నా కూడా వీరందరికీ తెలిసేటట్లు చేసేది. తన అన్న, వదినలు అనారోగ్యంతో మంచాన పడినప్పుడు, చిన్నక్కగారు అవసాన దశలో ఉన్నప్పుడు సూరమ్మే సేవలు చేసి వారికి ఆఖరి రోజుల్లో బాసటగా నిలిచింది. తన కుటుంబ సభ్యులకే కాదు ఆ వూరిలో చావులు, పుట్టుకలు ఏవి జరిగినా సూరమ్మ గారు లేనిదే జరిగేవి కాదు.

పద్మ కాలేజీ చదువుల్లో ఉన్న కాలంలో పద్మ వస్త్రధారణ, స్టైల్‌ను చూసి గుర్రుగా ఉండేది సూరమ్మగారు. తనకాలపు ముచ్చట్లు ప్రారంభించేది. దాంతో కమలతోనూ, పద్మతోనూ చీవాట్లు, చీదరింపులు తప్పేవి కావు సూరమ్మకి. పద్మకి వివాహమై విశాఖపట్నం చేరేనాటికి పండు ముసలిదైపోయిన సూరమ్మ గారు. పద్మ కాన్పు విషయంలో కూడా తనే క్రియశీలకంగా ఉండాలని భావించినా పద్మ పిల్లల విషయంలో సూరమ్మగారి పద్ధతులు పనికి రాలేదు. సత్యం మరణం తరువాత ఒంటరితనంతో బాధపడి కామెర్ల కారణంగా మరణించిన కమల మరణవార్త విని భరించలేకపోయింది సూరమ్మగారు. తనకంటే ముందే తన కూతురు మరణం సూరమ్మ గార్ని పూర్తిగా కృంగదీసింది. తరువాత ఉన్న ఊరుని విడిచి పద్మతో వైజాగ్ వెళ్ళిన సూరమ్మగారు పూర్తిగా అస్తిత్వాన్ని కోల్పోవడంతో పాటు తన మనుమరాలికి భారంగా మారేనని బాధపడేది. వైజాగ్ చేరిన తర్వాత సూరమ్మగారు ఎంతో వైవిధ్యంగా ఉండేది. ఒక క్షణం పూర్తిగా మతి స్థిమితం కోల్పోయి ప్రవర్తించగా మరుక్షణంలో ఎంతో మేధావిగా మాట్లాడేది. ఒక్కోసారి పద్మ పిల్లలతో తగాదాలకి దిగిన సూరమ్మగారు మరో సందర్భంలో మీకందరికీ భారంగా మిగిలిపోయానని దేవుడు తననింకా తీసుకెళ్ళలేదని బాధపడేది. తొంబై ఏళ్ళ పైబడి నాలుగు తరాలను చూసిన సూరమ్మగారు చివరకు అనాధాశ్రమంలో ప్రాణాలు కోల్పోతారు. తను మరణించినప్పటికీ తన ఇల్లు అమ్మగా వచ్చిన డబ్బు తన మనుమరాలి కూతురు సౌజన్య విదేశీ చదువుకు సహకరిస్తుంది.

Cover Page

DOI: http://ijmer.in.doi./2022/11.04.61-148

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:4(4), April: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2022
Publication Date:10th May 2022
Publisher: Sucharitha Publication, India

**ముగింపు :**

సూరీడు అయిదేళ్ళ ప్రాయం వరకూ అల్లారుముద్దుగా పెరిగింది. తండ్రి మరణంతో తన కుటుంబంలోనూ తనలోనూ అనేక మార్పులకు గురైంది. ఎనిమిదేళ్ళ వయస్సులో పెళ్ళి, తొమ్మిదేళ్ళకే వైదవ్యం పొంది పదిహేనేళ్ళకు పూర్తిగా ఇంటివారందరికీ పని మనిషిగా మారిపోయింది. సహజ స్త్రీ వాంచలు కూడా లేకుండానే గడిపిన సూరమ్మ తన యవ్వనంలో కుటుంబ సభ్యులందరికీ సేవకురాలుగా ఉండేది. కమలను దత్తత తీసుకున్నాక సూరమ్మ జీవితం పూర్తి మలుపు తిరిగి మాతృమూర్తిగా సఫలీకృతమైంది. ఒకానొక సందర్భంలో సంప్రదాయాలను ఎదిరిగించి నడిచే విధంగా కనబడినప్పటికీ కమల వివాహం తరువాత సంప్రదాయాలు స్త్రీకి అవసరమనే స్థితిలో ఉండేది. మారుతున్న కాలంతో తను మారలేని సందర్భాల్లో తన ఇంట్లో వివాదాలు, మనస్పర్ధలు మొదలయ్యేవి. తను భూతకాలంలో ఉన్నప్పటికీ తన ప్రయత్నాలు వర్తమానం దాటి భవిష్యత్ కాలానికి బాటలు పరిచాయి. లోకం తెలియని పసిబిడ్డగా, బంధాల బంధిఖానాలో చిక్కిన బాలికగా, బాల్య వివాహానికి గురైన బాలికగా, విధిచే వంచించబడిన భార్యగా, కుటుంబమంతటికీ అవసరాలు తీర్చే పనిమనిషిగా, మాతృమూర్తిగా, సహజ శారీరక కోర్కెలు దరి చేరని స్త్రీమూర్తిగా, కరుణామయిగా, దార్శనికత కలిగిన తల్లిగా, సంప్రదాయాలకు తలొగ్గే సగటు స్త్రీ మూర్తిగా, అవసానకాలంలో అందరినీ ఆదుకొనే సేవామూర్తిగా, తన సంతానంతోనే చీత్కారాలు పొందిన వ్యక్తిగా, కరుణ, ప్రేమ, వాత్సల్యం నిండిన పరిపూర్ణమైన మానవత్వం కలిగిన మనిషిగా, వృద్ధాప్యంలో సంతరించిన సమస్యలతో సతమతమైన సగటు మనిషిగా, రాబోవు తరాల కలల సౌధానికి పునాదిగా సూరీడు (సూరమ్మ) పాత్ర వైవిధ్యంతో నిండినదిగా దర్శింపవస్తుంది.